లైబ్రరీ సెస్సు:- లైబ్రరీ సెస్సు ఆస్తిపన్నుపై హెచ్చు రూపాయికి 00-4 పైసలు కొన్నవి విధించబడును.

వ్యవసాయ భూములపై పన్ను:- వ్యవసాయ భూములపై పన్నును ల్యాండ్ రెవెన్యూలో 15% 1-10-1970 నుండి విధించబడును.

గమనిక:- సంవత్సరపు బాడుగ రు. 36-00 పరియు క్యాపిటల్ వాల్యు రు. 400-00 మరియు అంతకు అక్కువగల యిండ్లపై ఆస్తిపన్నును మినహాయించబడినది.

యం డి హాసనొద్దీన్
ఇన్‌చార్జ్ సెక్రటరీ

నిరోధ్

కుటుంబ నియంత్రణకు
సులువైన, సురక్షితమైన పద్ధతి

ఈనాడు, పిల్లలు యాదృచ్ఛికంగా కాక కోరుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్లు చేసుకోవచ్చు. పిల్లలు పుట్టటాన్ని మీ కోరిక ప్రకారం వాయిదా చేసుకునే శక్తిని మీకు నిరోధ్ యిస్తుంది. నిరోధ్ (కండోమ్) సులువైనది, సురక్షితమైనది కాబట్టి ప్రపంచమంతటా దానిని వుపయోగిస్తున్నారు. నిరోధ్‌ను వుపయోగించటంవల్ల మీ ఆరోగ్యం దెబ్బతినదు. నిరోధ్ మేలిరకం రబ్బరుతో తయారుచేయబడినది. దానికి ప్రభుత్వం సబ్సిడీయిస్తోంది. అందువల్లనే 15 పైసలకూ 3 చొప్పున తక్కువ ధరకు నిరోధ్‌ను అమ్ముతున్నారు నిరోధ్ రబ్బరు తొడుగులను కిరాణా దుకాణాలు, మందుల షాపులు, జనరల్ మర్చెంట్లు, కిళ్లీదుకాణాలు మొదలైన చోట్ల అమ్ముతున్నారు. తమకుటుంబం మంచినికోరుకునే పురుషులకు—నిరోధ్

davp 70/15

టెండరు నోటీసు

గుమ్మడం గ్రామపంచాయతీ

ఏహబూబ్‌నగరం జిల్లా, వనపర్తి బ్లాక్ గుమ్మడం గ్రామపంచాయతీ పరిధిలో దిగువ పేర్కొనబడిన పనికి, పిలవబడే టెండరు రిజిస్టర్డు కంట్రాక్టర్లు పద్దనుండి గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరగారు 5-11-70 తేదీ పనిలు 12-00 గం.ల కి తీసుకొనబడి అదేదినము 4-30 గం.లకు టెండరు తెరవబడును టెండరు పెట్టువారు ఎఫ్.టి.యు.సి. నందన అయిదు రూపాయల చొప్పున టెండరు ఫారమ్‌లు గ్రామపంచాయతీ ఆఫీసులో దగ్గింపబడి టెండరు తోడజతపరచవలయును

ఇందున విరుద్ధంగా వచ్చిన టెండరులు రద్దుపరచబడును ఆఫీసు వారి యిష్టానుసారం తెలియకొనవచ్చును

1 చావడి దగ్గరనుండి బావికట్టలవరకు మొదటిబెల్ ఒకవైపు పక్కి కాలవ తవ్వి రాతి కట్టడముతో ఎత్తివేయు రూ 1400-00

2 మొదటిరోడ్డు చావడినుండి బావులవరకు ఎత్తివేయు... రూ 850 00

ఆర్ దామోదరం గౌడు
గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
గుమ్మడం గ్రామపంచాయతీ
25-10 1970

ప్రకటన

1970 నవంబర్ నుండి ప్రారంభమగుచున్న పెన్షన్‌కు మహబూబ్‌నగర్. వరంగల్ జిల్లాలు నిజామాబాద్ కేంద్రాల్లో (ఇంగ్లీషు టైపు రెటింగ్ షార్ట్‌హ్యాండ్ పరీక్షలో ఎడ్మిషన్‌కు కేంద్రాలున్నవి ఎదిగినవారికి చెందిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరుచున్నారు

శిక్షణ కాలం 11 నెలలు

విద్యాయోగ్యతలు: అభ్యర్థులు మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష లేదా కొత్త పద్ధతిన 10వ తరగతిలో ఉత్తీర్ణులై వుండవలెను మెట్రిక్యులేషన్ సమానమైన పరీక్షలో ఇంగ్లీషులో 40% మార్కులు పొందిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలుచుటకు అర్హులు.

గమనిక: నిర్ణీతమైన కనీస విద్యాయోగ్యతలకు అదనంగా హెచ్చు యోగ్యతలు గలిగివున్నవారికి ప్రాముఖ్యంగలదు.

వయస్సు: అభ్యర్థులు 1-11-70 తేదీకి 18నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గలిగి వుండవలెను.

కనీస వయస్సు; అభ్యర్థులకు వెలకు రు:35/- స్టయిపండ్స్ చెల్లించబడును.

ఎన్నిక పద్ధతి; ఈ పందర్భంలో ఏర్పరచిన ఎడ్‌హాక్ సెలక్షన్ కమిటి ద్వారా అభ్యర్థుల ఎన్నిక చేసుకొనబడును అభ్యర్థులు పరీక్షకు ఇంటర్వ్యూకు స్వంత ఖర్చులపై హాజరు కావలెను.

కోర్సులో ఎడ్మిషన్‌కు దరఖాస్తులు తెల్లకాగితంపై దిగువ సమాచారంతో వ్రాసి పంపవలెను

దరఖాస్తు ఫారం

1. పేరు (పెద్దక్షరాలలో)
2 ప్రస్తుతము, భాయమైన చిరునామా
3 తండ్రి/గార్డియన్ పేరు, వృత్తి, చిరునామా
4 పుట్టిన తేదీ: (1-11-70కి)
5. విద్యా యోగ్యతలు
6. ఇంతకు పూర్వం జిల్లాస్థాయి శిక్షణా కేంద్రాల్లో ప్రవేశించి వున్నారా!
7. ఇతరులిచ్చిన పరిధిపెట్టి జాబితా
8. దరఖాస్తుదారుని సంతకం:

పూర్తిచేసిన దరఖాస్తులనెంచి విద్యాయోగ్యతలు, వయస్సును సంబంధించిన రూజువు పరచు పరిధిపెట్టి కాపీలు జతపరచి అసిస్టెంట్ డైరెక్టర్ (శిక్షణ) సంబంధించిన జిల్లా సాయి శిక్షణా కేంద్రాలకు 10-11-70 తేదీలోపు అందజేయవలెను ఈ డైరెక్టరేటుకు సంబంధించి దరఖాస్తులు పూర్తిగా నిరాకరిస్తారు.

(సం) వి పి రంగారావు
జాయింట్ డైరెక్టర్ (శిక్షణ)
డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రయినింగ్, హైదరాబాద్-4

గొర్రెల పెంపకానికై 5 లక్షల రూపాయల వ్యయంతో పథకం

నర్సాపూర్ సమితి సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రకటన

నంగారెడ్డి, అక్టోబర్ 27

గొర్రెల పెంపకం, ఉన్ని ఉత్పత్తిని అధికం చేయడానికై 5 లక్షల రూపాయల వ్యయంతో ఒక పథకాన్ని సిద్ధంచేసి పదుత అమోదానికి పంపినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ చక్రవర్తి విల్లడించారు

నర్సాపూర్ పదుత పర్యవేక్షణ సమావేశంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా చెప్పారు

ఈ పథకాన్ని నర్సాపూర్, సిద్దిపేట జోనాల పరిధులలో అమలు జరుపుతారని ఆయన వివరించారు రాజధానికి లేదా, విదేశాలనుండి మేలుజాతి గొర్రెపొట్టేళ్లను తెప్పించి ఈ కేంద్రాలకు పంపుతారు

ఒక్కొక్క మొత్తం గొర్రెల సంఖ్యలో సగం ఉన్నూడి స్థానంలో ఉన్నాయి వీటిలో సిద్దిపేట సమితిలో 7 28 నర్సాపూర్‌లో సమితిలో 30 770 జోగిపేట సమితిలో 50,17 గొర్రెలున్నాయి

ఈ పథకాన్ని ప్రభుత్వం వెంటనే ఆమోదించడానికి తగిన కృషి చేయవలసిందిగా

ఆటోమోబాయిల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపులలో కనీస వేతనాలు

హైదరాబాద్ అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆటోమోబైల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపులలో పనిచేస్తున్న వారికి దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా కనీస వేతనాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ గజెట్ యీ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి యీ కనీస వేతనాల అమలులోకి వస్తాయి కనుక పని భత్యంలో సహా కనీస వేతనాలు యీ కింది విధంగా ఉన్నాయి.

నూనూపర్ వెజెంగ్ సిబ్బంది

ఇంజనీర్లకు వెలకు 350/ రూపాయలు రోజుకు 11-65 రూపాయలు.

మూవర్, పేజర్, బ్యాలెన్సర్ వెలకు 285/ రూపాయలు, రోజుకు రూపాయలు 0-50

మెకానిక్ గ్రేడు 1

ఇంజన్ మెకానిక్, పెయింటర్ ఆటో ఎలక్ట్రీషియన్, బ్లైక్‌స్మిత్, మెకానిక్ టర్నర్ వెలకు రూపాయలు 230 రోజుకు రూపాయలు 7-65.

మెకానిక్—గ్రేడు 11

టర్నర్, డ్రిలర్, గ్రైండర్, ఫిట్టర్, కార్పెంటర్, వెల్డర్, వల్కనైజర్, ఆఫ్ సెట్టర్ వెలకు రూ 172, రోజుకు రూ 5 75 పైసలు.

కొంత నిపుణతగలవి.

పై 2 3 వర్గాల అసిస్టెంట్లు వెలకు రూ 120 రోజుకు 4 రూపాయలు.

నిపుణతలేనివి.

కీపర్, గ్రీపర్, హేమర్‌మన్, టూల్ కీపర్ హెల్పర్, స్వీపర్. వాచ్‌మన్ ఇతర వర్కర్ వెలకు రూ. 90, రోజుకు 3 రూపాయలు.

అప్రెంటీసు సిబ్బంది.

సుమపాలు	130 రూపాయలు
అకౌంటెంట్సు	175 రూపాయలు
టైపిస్టులు	100 రూపాయలు
స్టోర్‌కీపర్సు	130 రూపాయలు
టైమ్‌కీపర్	130 రూపాయలు

వెలవారి కనీసవేతనంగా నిర్ణయించారు

రోజువారీరేట్ల నిర్ణయానికి వెలవారి రేటును 30తో భాగించి వచ్చిన వెలలను పైన పేర్కొన్న వారికి దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా కనీస వేతనాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ గజెట్ యీ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి యీ కనీస వేతనాల అమలులోకి వస్తాయి కనుక పని భత్యంత

మరమగ్గాలపట్ల వ్యతిరేకత పరిశ్రమకు హానికరం

చేనేత కార్మికసమాఖ్య నాయకుని హెచ్చరిక

హైదరాబాదు, అక్టోబర్ 27

చేనేత పరిశ్రమలో మరమగ్గాల ప్రవేశానికి రాష్ట్రప్రభుత్వం అనుమతించినందుకు చేనేత కార్మికసమాఖ్య కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం హర్షం ప్రకటించారు. ఆయన జారీచేసిన ప్రకటనలో ఇంకా ఇలాఅన్నారు

"మన తమరాజకీయ మోసపు దెబ్బలతో కొందరు నాయకులు. ప్రభుత్వాలు ఈ కర్మయానికి వ్యతిరేక ప్రచారంచేస్తూ, ప్రభుత్వాన్ని బెదరించే ధోరణిలో పోతున్నారు. పురాతన పద్ధతి మగమువాయి పిటరుమగ్గముగా మారినప్పుడు, పిటరుమగ్గములు ఫ్రేం మగ్గాలుగా రూపొందింపబడ్డప్పుడెందుకు వ్యతిరేకించలేక పోయినారీనాయకుల? రాట్నములపై దారముతీయుట పూజ్యబాపూజీధ్యేయమైతే అందుకు భిన్నంగా మిల్లులు పెట్టుచున్నప్పుడు వ్యతిరేకించిన యీ నాయకులు యీనాడు ఏదోఒకాన్నాడు బుదితో మరమగ్గాలు ప్రవేశపెట్టినటయితే పారిశ్రామికులలో విప్లవము రాగిలదనుట హర్షాన్వితమైనదిగా." అన సమాఖ్య కార్యదర్శి జారీచేసిన ఒక ప్రకటనలో అన్నారు.

ప్రస్తుతము చేనేత పరిశ్రమ మిల్లులతో పోటీ పడలేక పోవుచున్నది. ఈ కారణాన చేనేత పారిశ్రామికులకు పరివేదితజీతాలు లేక అన్నమో రామచంద్రయనిలమటించవలసి వస్తున్నది. మిల్లులతో పోటీ పడాలంటే మరమగ్గాల స్థానే అవశ్యకమని హృదయ వైశాల్యంగల చేనేత నాయకులు నాయ వ్యతిరేకించినా వేడు ఒప్పుకొనుచున్నారు. ఇప్పటికైనా మిత్రులు తమరాష్ట్ర పోదరులను వలస పోవకుండా ప్రక్క రాష్ట్రాలలో నెలకొనిచిన మరమగ్గాల పలె మనము కూడా గ్రామ గ్రామానమరమగ్గాల స్థాపనకై కృషి పల్పుదాం. లేదామనచేనత

ఖనిజాల ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ అక్టోబర్ 27

మనదేశంలో 1970 ఆగస్టు వెలో మొత్తం 32కోటి. 40 లక్షల రూపాయల విలువ పే ఖనిజాలు ఉత్పత్తి అయినాయి 1902 నాటి అణుశక్తివ్యవహారాల చట్టం క్రింద విరేశించిన ఖనిజాల జాబితాను ఇందులో చేర్చలేదు. 1970 జూలైనెలలో ఉత్పత్తయిన ఖనిజాల విలువకంటే ఇది 6శాతం తక్కువ.

సమీక్షా మాసంలో ఉత్పత్తిఅయిన ఖనిజాల విలువలో ఖనిజనాయువుల విలువ 80 శాతం అంటే రూ. 20కోటి, 10 లక్షల పుంటుంది లోహ సంబంధమైన ఖనిజాల విలువ 12శాతం అంటే రూ. 3కోటి, 80 లక్షలు లోహేతర ఖనిజాల విలువ 8 శాతం అంటే రూ 2 కోటి, 50 లక్షలు వున్నాయి లోహేతర సంబంధించిన ఖనిజాలలో ప్రధానంగా పేర్కొనదగినవి. ఇనుము, మాంగనీసు 2కోటి, 30 లక్షల రూపాయల విలువచేసే ఇనుపఖనిజం, 40 లక్షల రూపాయల విలువచేసే మాంగనీసు ఖనిజం. ఉత్పత్తిఅయ్యాయి ఇంకా కోటి. 61లక్షల రూపాయల విలువచేసే సున్నపు రాయి, 14లక్షల రూపాయల విలువచేసే అభ్రకం ఉత్పత్తయినాయి.

క్విలన్ జిలాలో బుద్ధుని శిలాప్రతిమ లభ్యం

త్రివేంద్రం. అక్టోబర్ 27 (యు ఎన్ ఐ)

యోగముద్రలో ఉన్న బుద్ధుని శిలాప్రతిమ ఒకటి క్విలన్ జిల్లాలోని కుంక్కర తహసీల్దారు లభించింది.

ఈ విగ్రహం క్రీస్తుశకం 8వ శతాబ్దపు కళాఖండమని పురావస్తు శాఖ అధికారి ఒకరు చెప్పారు.

శిరస్సులో ఇంతకుముందు బాలగు బుద్ధుని ప్రతిమలు లభించాయి

పి. ఎల్. 480 క్రింద పాకిస్తాన్‌కు అమెరికా మిగులుధాన్యం

వాషింగన్. అక్టోబరు 27 (ఎ ఎఫ్ పి)

అమెరికా మిగులు ఆహార ధాన్యాలను పాకిస్తాన్‌కు సరఫరా చేసేవిషయమై ఉభయ దేశాలమధ్య త్వరలో ఒక ఒప్పందాన్ని చేసుకోబోతున్నారు.

పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్, అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్న ఉదయం టెలిఫోను ఈవిషయమై చర్చించారు. పి ఎల్ 480 క్రింద పాకిస్తాన్‌కు అమెరికా ఆహారధాన్యాలను చేసరఫరా యబోతున్నది ఈ ఇద్దరు నాయకులు జరిపిన సంప్రదింపులను పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి సుల్తాన్‌ఖాన్, విదేశ వ్యవహారాలపై విన్సన్ ప్రత్యేక సలహాదారు హెన్రీ కిసింజర్ హాజరయినారు.

కడపజిలా గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ నలుగురికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 27

కడప జిల్లా, గంగిరెడ్డిపల్లి పంచాయితీ పరిధికి చెందిన కొమ్మాది గ్రామంలో ఒక వర్గానికి చెందిన 37 మంది దురాక్రమణదారులు ఆయుధాలతో దాడిచేసిన ఫలితంగా నలుగురికి తీవ్రగాయాలు తగిలాయని ఇక్కడికి అధికారికంగా అందిన వార్తలవల తెలిసినది

రాయి తగిలి మరో వ్యక్తి గాయపడ్డాడు

ఇటీవలి పంచాయితీ ఎన్నికల సందర్భంగా రెండు వర్గాల మధ్య ఎర్పడిన కక్షలకు కారణమని తెలుస్తున్నది.

హైదరాబాద్ జింఖానా రేసులు 1970

మలక్‌పేట రేస్‌కోర్స్, హైదరాబాద్

మొదటిరోజు రేసు: 1-11-1970

ఆంధ్రప్రదేశ్ రైడింగ్ క్లబ్ కప్

గమనించండి;

జాక్‌పాట్, ట్రిబుల్ వూల్ గెలుచుకున్న టికెట్లు ప్రైకం మరునటి రోజు మా— ఉదయం 9-00 నుండి 1-00 గంట వరకు చెల్లిస్తారు పేర్కొన్న తేదీ సమయం తర్వాత ఏ విధమైన క్లెయిముల చెల్లింపులు చేయరు

-:నిరాశచెందకః-

జాక్‌పాట్. ట్రిబుల్‌వూల్ టికెటు రేసు రోజుల్లో మలక్‌పేట రేస్‌కోర్స్‌లోను, సికిందరాబాద్ హూవర్‌బజార్‌లోను ఉదయం 8-30 నుండి 11-00గంటల వరకు కొనుక్కోవచ్చును. జాక్‌పాట్, ట్రిబుల్‌యీవెంట్, పారికాస్ట్, క్విన్లా విన్, ప్లేస్: బుక్‌మేకర్స్‌తో బెటింగ్ గలదు

ప్రవేశ రుసుములు

మొదటి ఎన్‌క్లోజర్	రెండవ ఎన్‌క్లోజర్
పెద్దలకు రు; 5/-	అందరికీ రు: 2/—
సైనికులకు స్త్రీలకు రు: 3/—	

(H.A.)

పాకిస్తాన్‌కు ఆయుధాలను గ్రాంటుగా ఇవ్వడంలేదని కీటింగ్ సమర్థన

కాన్పూర్, అక్టోబర్ 27 (పి టి.ఐ)

పాకిస్తాన్‌కు తమ దేశం ఆయుధాలను విక్రయిస్తున్నదే కాని గ్రాంటుగా ఇవ్వడంలేదని భారతదేశంలోని అమెరికా రాయబారి కెన్నెత్ కీటింగ్ నేడు తెలిపారు.

కాన్పూర్ కీటింగ్ పాకిస్తాన్ అనేకమంది కొనుక్కొని ఈ ఆయుధాలకు డబ్బు ఏ పద్ధతిగా చెల్లించుతుంది? దానికి ఇస్తున్నట్టి సౌకర్యాలను అమెరికా భారత దేశంతో పాటు ఇతరదేశాలకు ఇస్తుంద? అనే విషయాన్ని విపులీకరించలేదు.

అమెరికా పాకిస్తాన్‌కు విక్రయించిన ఆయుధ సామగ్రిలో లోపాలులేవని ఆయుధాల వాడకంపై పూర్వంఉన్న నిర్బంధాలు ఇప్పుడుకూడ ఉన్నాయని కీటింగ్ తెలిపారు.

వికారాబాద్‌లో బస్సు క్రిందపడి టీచర్ దుర్మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్ అక్టోబర్ 27

వరిగి తాలూకా కొండవల్లి గ్రామానికి చెందిన కె మల్లయ్య అనే 35 సంవత్సరాల వయస్సుగల ఉపాధ్యాయుడు నిన్న ఆర్. టి. సి. బస్సుక్రిందపడి మరణించారు.

వికారాబాద్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వరదబాధితుల సహాయానికై సిండికేట్ బ్యాంక్ పదివేల రూపాయలు విరాళం

హైదరాబాద్ అక్టోబరు 27 (ఎ ఎన్.ఎస్)

జంటనగరాలవరద బాధితుల సహాయనిధికి సిండికేట్ బ్యాంక్ వారు ఇటీవల 10 వేల రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని చెక్కుద్వారా బ్యాంక్ మేనేజర్ శ్రీ వి. ఎస్ పార్కాల్ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డికి అందచేసారు.

త్రిపోలి ప్రదర్శనలో ఇండియా విభాగం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

లిబియాలో త్రిపోలీపద జంగే అంతర్జాతీయ ప్రదర్శనలో మనదేశం పాల్గొంటుంది. ఈ ప్రదర్శన వచ్చే మార్చి 1వ తేదీ నుండి 20వ తేదివరకు జరగుతుంది.

లిబియాకూ, ఆ చుట్టుప్రక్కల దేశాలకూ, మన ఎగుమతులను పెంపొందించే ఉద్దేశ్యంతో ఇంతవరకూ ఎగుమతిచేస్తున్న వస్తువుల కాక కొత్త కొత్త వస్తువులు, తమ ప్రజలు ప్రదర్శనకు వెళ్లడానికి ప్రయత్నిస్తారు తెలికరకం ఇంజనీరింగ్ వస్తువులు, డీజిల్ పంపుసెట్లు, వంటాల, కుట్టుయంత్రాలు స్విచ్‌గేరు, ట్రాక్టర్ పార్టులు, కృత్రిమ రబ్బరుతో తయారుచేసిన గృహోపకరణాలు, రెడీమేడ్ దుస్తులు ప్రత్యేక చేతితో చేసిన వస్తువులు. సుగంధ ద్రవ్యాలు, అలంకార వస్తువులు, హోటారు విడిభాగాలు మొదలయినవి ప్రదర్శనకు పెడారు.

భారతదేశం, లిబియాకు 1969-70వ సంవత్సరంలో కోటి 24 లక్షల రూపాయలు విలువచేసే వస్తువులు ఎగుమతి అయ్యాయి అయితే లిబియామంచి జరిగిన దిగుమతుల విలువ చాలా ఎక్కువ.

ఈ ప్రదర్శనలో పాలొనదలచే ఎగుమతిదారులు, చేర్చిన వస్తువు పూర్తి వివరాలు తమ తమ పనుపూర్ జాబితాను విదేశీ వాణిజ్యమంత్రిత్వశాఖకు చెందిన డైరెక్టర్ కార్యాలయానికి ఎగుమతుల ప్రోత్సాహక మండలులు వివిధ వస్తువుల తాలూకు మండలులద్వారా కానీ 1970 అక్టోబరు 30వ తేదీలోగా పంపుకోవాలి,

అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వ రంగంలోని సంస్థలకు ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

ప్రభుత్వ రంగంలోని సంస్థలు అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి కృషిజరపే విషయం గురించి బెంగుళూరులో జరిగిన సమావేశాలు పార్యాలను పార్యమెంతవరకూ పూర్తిగా అమలుపరచవలసిందని ప్రభుత్వ రంగంలోని సంస్థల ప్రధాన కార్యనిర్వాహణాధికారులను పారిశ్రామికాభివృద్ధి వ్యవహారాలమంత్రిత్వశాఖ కోరింది. ఇందువల లఘుపరిశ్రమలుగా ఏర్పాటైన అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ఎంతగానో దోహదం జరుగగలదని తెలియజేసింది

బెంగుళూరులో 1970 ఏప్రిల్ 3, 4 తేదీలలో జరిగిన ఆ సదస్సును కేంద్ర మంత్రిమండల కార్యదర్శి శ్రీ బి. శివరామ్ ప్రారంభించారు. ప్రభుత్వ రంగంలోని సంస్థల ఉన్నతాధికారులు. కేంద్ర ప్రభుత్వంలోని ఆయా రంగంలోని ఆయా మంత్రిత్వశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు శ్రీ. శివరామ్ తమ ప్రారంభోపన్యాసంలో అనుబంధ సంస్థలను వెలికితీయడానికి. తద్వారా ఐ విక్రయలకు ఉద్యోగావకాశాలు ఇతోధికంగా లభించడానికి విలువగా పాటికి వాణిజ్యవేత్తలను ప్రభుత్వ రంగంలోని సంస్థలు ప్రోత్సహించాలని ఉద్బోధించారు.

అనుబంధపరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు పున్నాయి. ప్రభుత్వ రంగంలోని సంస్థలు ఇందుకుగాను ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయాలనీ లేదా ఒక ఉన్నతాధికారిని నియమించి ఈ బాధ్యతను అప్పగించాలనీ. ఈ అధికారి పాంకేతిక, ఆర్థికపరమైన సలహాలు ఇవ్వాలనీ బెంగుళూరు సదస్సులో పాల్గొన్నవారు. తప్పనిసరిగా దిగుమతిచేసుకోవాల్సిన వస్తువులను గుర్తించి, వాటిని పూర్తిగా మన దేశంలో లభించే విడిభాగాలతో తయారు చేయించగలిగితే ప్రాధాన్యం ఇవ్వడం ఈ అధికారి బాధ్యతలలో ఒకటి.

అనువర్తనగర్ పెండాల్ దహనకాండపై మెజిస్ట్రేటు విచారణకు ఉత్తర్వు

రాయ్‌పూర్, అక్టోబర్ 27 (పి టి ఐ)

అగ్నిపరీక్ష అనే వివాదాస్పదమైన గ్రంథాన్ని వ్రాసిన జైనముని ఆచార్యులను ఆయన అనుయాయులు విడిదిచేసిన అనువర్త నగర్ ప్రధాన పెండాల్ విన్న తగులబెడిపోవడంపై రాయ్‌పూర్ జిలా మెజిస్ట్రేట్ ఎ. ఎస్ త్రిపాఠి విచారణకు ఉత్తర్వులిచ్చారు. ఉత్సవాల్యవందర్భంగా ఆచార్యులను ఇక్కడి మకాం చేసి ఉన్నారు

అదిషనల్ జిలా మెజిస్ట్రేటు ఎ. కె భట్నాగర్ ఈ విచారణను కొనసాగిస్తారు.

ఆచార్యులను వ్రాసిన అగ్నిపరీక్ష అనే గ్రంథంలో రామాయణంలో సీత పాతివ్రత్యం గురించి తీవ్రంగా విమర్శించారని అందువల ఆయనకు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభమైనదని తెలుస్తున్నది. ఆచార్యులు తాను ఆ విధంగా విమర్శించలేదని మూడుమార్లు విచారాన్ని వ్యక్తం చేసినా, వారితన ధర్మపత్నివారు సంతృప్తి చెందలేదు. వారు ఆ పుస్తకాన్ని ఉపసంహరించమని కోరుతున్నారు రాష్ట్రప్రభుత్వం ఆ గ్రంథాన్ని నిషేధించనది కూడ. నిన్న ఆచార్యులను దిష్టిబొమ్మను తగలబెట్టి ఊరేగింపుగా వెళుతున్న అరుగురు యువకులను పోలీసులు అరెస్టుచేశారు. అనువర్త నగర్‌వద్ద కూడా కొందరు ఆయన విగ్రహాన్ని తగులబెట్టారు

సైనిక పరిషత్తు ప్రవేశ పరీక్షలు

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ఖడక్ వాస్లాలోని జాతీయ సైనిక పరిషత్తులో త్వరలో ప్రారంభమయ్యే 47వ శిక్షణ తరగతులలో అభ్యర్థులను చేర్చుకొనే నిమిత్తం, త్రివిధ సాయుధ దళాలకూ కలిపి, యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్ వారు ఎన్నికచేసిన కేంద్రాలలో వంయక పరీక్ష నిర్వహిస్తారు ఈ పరీక్ష 1971మే 18వ తేదీన ప్రారంభమవుతుంది

హయ్యర్ సెకండరీ పరీక్షలో కానీ అందుకు సమానమైన పరీక్షలో కానీఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కావచ్చును వారి వయస్సు 1972 జనవరి1వ తేదినాటికి 16 సంవత్సరాలకు లోపూ, 18 1/2 సంవత్సరాలకు మించి పుండరాదు.

భారత దేశంలో నివసిస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తు పత్రాలను 1970 డిసెంబరు 21వ తేదీలోగానూ, విదేశాలలోనూ అండమాన్, నికోబార్, లక్కాదీవుల, మినికాయ్, అమీన్ దీవులలోనూ నివసిస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తు పత్రాలను జనవరి 4వ తేదీలోగానూ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారికి చేరేలాపంపవలసి ఉంటుంది.

ఫోన్ నెంబరు: 75728, 75012.

నటరాజ్ ఎలక్ట్రికల్స్

కర్బలామైదాన్; ఎమ్ జి రోడ్; సికిందరాబాద్.

దీపావళికి ప్రత్యేక ఆఫర్

ట్యూబ్‌లైట్—4 అడుగులు; ఒక్కొక్కటి రు: 8/-

"డెలైట్" బ్రాండ్ వివిధ అలంకరణ ఫ్లోరసెంటు ఫిక్చర్లు సరసమైన ధరలకు లభిస్తాయి.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ దరలు

మెసర్స్ కె జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

తేదీ: 27-10-70

తెల్ల జొన్నలు	80-00	92-00
చలి "	45-00	46-00
పచ్చ "	43-00	46-00
పసుపు	330-00	350-00
కందులు	130-00	140-00
ఎర్ర కందులు		
చిన్నవి	115-00	120-00
పెసలు	90-00	110-00
మినుములు	100-00	110-00
శనగలు	102-00	105-00
ఉలవలు	38-00	40-00
బెలము	55-00	80-00
వడలు	44-00	46-00
తెదలు	38-00	39-00
మక్కజొన్నలు	46-00	47-00
మిర్చి	525-00	550-00
చింతపండు	200-00	200-00
బెల్లగడ్డ	145-00	190-00
ఉలిగడ్డ	35-00	40-00
రొధుమలు	110-00	118-00
ఎర్రరొధుమలు	—	—
నువుమలు	146-00	149-00
నువ్వుల	190-00	210-00
ఇలాతి పలుకులు		
చిన్నవి	—	—
ఇలాతి పలుకులు		
పెద్దవి	280-00	308-00
అముదాలు	151-00	152-00
పెదకందిపప్పు	200-00	204-00
చిన్నకందిపప్పు	180-00	190-00
మినపపప్పు	154-00	156-00
పెసరపప్పు	146-00	148-00
శనగపప్పు	116-00	118-00
పర శనగపప్పు	118-00	120-00
దినుసులు	300-00	340-00
ఇలాతికాయ	85-00	90-00

బస్సులు పెంచాలని కోరుతూ దేవరకొండలో విద్యార్థుల పికెటింగ్

హైదరాబాద్, అక్టోబర్ 27 (ఎ. ఎస్. ఎస్.)

దేవరకొండ ఆర్. టి. సి. బస్ డిపో ముందు, విద్యార్థులు యువకులు సంయుక్తంగా పికెటింగ్ చేసిన సందర్భంగా పోలీసులు లాఠీఛార్జి చేశారు.

దేవరకొండ నుండి హైదరాబాదీకు నడిచే బస్సులను ఎక్కువచేయాలనీ, బస్సులను సరియైన వేళలకు నడుపాలనికోరుతూ వీరు పికెటింగ్ చేశారు

ఈ ఉద్యమాన్ని కొనసాగించేదుకు, విద్యార్థులు. యువకులు గల ఒక కార్యాచరణ సమితిని ఏర్పాటు చేశారు.

తాలూకా యువజనసమాఖ్య కార్యదర్శి శ్రీ టి. శేఖర్‌రెడ్డి. శ్రీయుతులు జి సీతారాములు. పి నారాయణరెడ్డి. పి రత్నారావు ఇంకా 20 మందికి లాఠీఛార్జి ఫలితంగా గాయాలు తగిలాయి.

స్విష్‌తో గెడ్డము గీసుకొన్న మనిషి, సాటిలేని మనిషి.

Swish STAINLESS

దాని పోలిమర్ కోటెడ్ మల్టీ ఫేసెట్ ఎడ్జ్ పలన 5 బ్లేడ్లు చేసే పనిని 3 స్విష్ బ్లేడ్లు మాత్రమే చేస్తాయి.

mcm/hrb/13 tl



mcm/br/14a tel

సాంకేతిక నిపుణులు ప్రతి రేడియోకు అండదండ

సికిందరాబాద్ :

1 చెల్కా ఎంటర్‌ప్రైజెస్: రాష్ట్రపతిరోడ్ ఫోన్: 74823, 76716, 73081 2 గీతాంజలి, అమూల్ స్టోర్స్: 2 ,మహాత్మాగాంధీరోడ్: ఫోన్: 73590. 3 హరివర్చి- సెంటరిమహాత్మాగాంధి రోడ్, ఫోన్: 75634. 4. జయ సెకిల్‌మార్ 59/3. సెయింట్ మేరీస్‌రోడ్ ఫోన్ 70539. 5 వాసుదేవ్ బ్రదర్స్, 3-3-379, నుబాస్‌రోడ్ ఫోన్: 72102.

హైదరాబాద్ :

1. గేలార్డ్స్, బిక్కడపల్లి ఫోన్: 37585 2 మోహన్ రేడియోస్ అండ్ ఫొటో సర్వీస్, బ్యాంక్‌వీధి, సుల్తాన్‌బజార్ ఫోన్: 43100 3. రాయల్ రేడియోస్, రాయల్ హోటల్ బిల్డింగ్స్. బాంబల్ ఫోన్: 53693 4 రెక్స్ సెంటర్ 5-8-528 అబిడ్‌రోడ్.

5. సోనా ఎలక్ట్రానిక్స్ లకిడి-కా-పూల్ ఫోన్: 33854. 6. శ్రీ గోపీనాథ్ కమర్షియల్ ఎంటర్‌ప్రైజెస్ బేగంబజార్, ఫోన్: 41189. 7 శ్రీ విజయఎలక్ట్రానిక్స్, యూనివర్సిటి రోడ్, నల్లకుంట, ఫోన్: 35320.

డిస్ట్రిక్ట్ డీలర్లు :

1 అజీజ్ అండ్ కంపెనీ బస్ స్టాండ్, బోధన్. 2. మోహన్ బ్రదర్స్: ప్రకాశంరోడ్ ఖమ్మం. 3. ఇంటర్నేషనల్ రేడియోహౌస్, టవర్ రోడ్. కరీంనగర్. 4. శ్రీబాలాజీ యూనైటెడ్ సేల్స్, సేట్ బ్యాంక్ రోడ్ మహబూబ్‌నగర్ 5. బాబ్ బాచ్ అండ్ రేడియో కంపెనీ రాష్ట్రపతిరోడ్, నిజామాబాద్. 6. యూనివర్సల్ ఎలక్ట్రానిక్స్, సేవా రోడ్ నిజామాబాద్. 7. లోయ మెడికల్ అండ్ జనరల్‌స్టోర్స్: రేడియో డీలర్స్: నిర్మల్ కాగజ్‌నగర్ 8 రమేష్ రేడియో హౌస్ జయప్రకాష్ నారాయణ్‌రోడ్: వరంగల్.

డిస్ట్రిబ్యూటర్లు: జేపి ఎలక్ట్రానిక్స్ 69, రాష్ట్రపతిరోడ్. 73713, 72806 ట్రేడ్ ఎంక్వయిరీలు నిర్వహిస్తారు

2 రోజులు మాత్రమే

నేడే చూడండి... విజయడంకా మ్రోగించుచున్న.....

దేశద్రోహులు

తెలుగు చిత్రం

ప్రతివారిని ఆనంద ఆశ్చర్యాలతో ముంచివెయ్యగల మనోహరం జనకథలు చిత్రం. పద్మశ్రీ నటరత్న N.T.రామారావు, కాంతారావు, కాంచన, జోగారావు, కాంతారావు, కాంచన, జోగారావు, కాంతారావు, కాంచన, జోగ

క్రీడాభూమి

హెవీవెయిట్ బాక్సింగ్ పోటీలో జెర్రీక్యారీపై కాషియస్ కే ఘనవిజయం

ఇటాలియా, అక్టోబరు 27

వియత్నాం యుద్ధంలో పాలొనవందుకు అమెరికా పౌరుడు ఉగ్రహానికి గురై జైలు శిక్ష అనుభవించిన, ఒలింపిక్ ఎరుగిన వందల హెవీ వెయిట్ బాక్సింగ్ మాజీ ఛాంపియన్ మహమ్మద్ అలీ కాషియస్ క్లే తిరిగి బాక్సింగ్ పోటీలలో పాలొనడాన్ని పత్యరి జెర్రీక్యారీని మూడు రౌండ్లలో ఓడించాడు.

క్లే ఓటమి తర్వాతి ఎడమ కన్ను బొమ్మపై తీవ్రమైన గాయం తగిలిన డబ్ల్యూ. ఎఫ్. బి. హెవీ వెయిట్ పోటీలో జెర్రీ క్యారీ కన్నుపై పోటీలో పరిమితంచేసి క్లే పెలవాంధిన్లు ప్రకటించాడు.

క్లే ఆదివారంతో తన ప్రత్యర్థి అత్యంత పేలవంగా పరుచుకున్నాడు. మూడవ రౌండ్ రెండవ భాగంలో అతడి బలమైన రైట్ హుక్ తో క్యారీ ఎడమ కన్నుబొమ్మపై తీవ్రమైన గాయం చేశాడు. పది పదే క్లే చేతిలో దెబ్బలు తిన్న క్యారీ కన్ను రౌండ్ముగిసే సమయానికి బాగా వాచింది.

క్యారీ గనుక పోటీ నిలుపుదల ఉండక పోతే క్యారీ ఓటమి ప్రమాదం పంబవంటి ఉండేది.

క్యారీని జయించేందుకు ప్రపంచ ఛాంపియన్ జీ పెజియరీకి గత ఏడాది ఏ. రౌండ్లు పట్టగా క్లే మూడు రౌండ్లలో మహాయోధుడు ఓడించాడు.

అమెరికా ప్రభుత్వ చర్య కారణంగా గత కొన్ని సంవత్సరాలుగా బాక్సింగ్ పోటీలలో పాలొనలేదు.

ప్రస్తుత ఛాంపియన్ ప్రెజియర్ గడువు నవంబర్ 18న జరిగే పోటీలో బాక్సర్ పై గెలవాలంటే 1971లో హెవీ వెయిట్ చాంపియన్ షిప్ కు జరిగే పోటీలో అతనితో తలపడతాడు.

క్యారీతో జరిగిన పోటీలో గెలవాలని అనుకోవడం కేవలం విలేకరులతో మాట్లాడుతూ తాను సాధించినది వ్యక్తిగతమైన విజయం మాత్రమేనాడని "ఇది సామూహిక మైన విజయం" అన్నాడు 27న.

[illegible] కూడా క్లే ముఖంలో ఏ మాత్రం అలసటకు పనిచేయ లేదు.

తన తదుపరి ప్రత్యర్థి ప్రెజియరేనని క్లే స్పష్టం చేశాడు

"నేను జరిగిన ధానిని బట్టి రేపు తనను ఏం జరగబోతుందో ప్రెజియర్ ఊహించు కోవచ్చు" ప్రెజియర్ వార్తలు వాటిలో గెలవాలనుకున్న వారితో ఎప్పుడైనా. ఎక్కడైనా పోటీకి నేను సిద్ధంగా ఉన్నాను" అని క్లే అన్నారు.

"ప్రపంచంలో నేటికి నేనొక్కడినే ఛాంపియన్ నన్ను రుజువు చేసుకునేందుకు నేను ఎంతో ఆతురతతో ఉన్నాను" అని అతడు వివరించాడు.

జాతీయ ఫుట్‌బాల్

సంతోష్ ట్రాఫీ పంజాబ్ కైవసం

జలంధర్ అక్టోబర్ 27 (పి టి ఐ)

సంతోష్ ట్రాఫీ కోసం ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు పైనల్స్ జరిగి ఆడినప్పుడు పంజాబ్ జట్టు మైసూరు జట్టును 2-1 గోలుతో ఓడించింది.

మొట్టమొదటి సారిగా పంజాబ్ జట్టు ఈ విధంగా సంతోష్ ట్రాఫీని గెలుచుకున్న పక్షం పదహారు సంవత్సరాల క్రితం జరిగే అఖిల భారత ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనడానికి అర్హత సంపాదించుకున్నది.

నిర్ణీత సమయానికి రెండు గోళ్లతో పంజాబ్ జట్టు ఆట మొదటి సగంలోనే సంపాదించుకున్నది. రెండవ సగంలో మైసూరుజట్టు ఒకగోలు చేసింది.

దాదాపు 3700 మంది ప్రేక్షకులు పాల్గొనిన పంజాబ్ జట్టుకు కోచ్ శ్రీ దయలతో పంతొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ అలా సంతోషాన్ని కలిగించినందుకు అభినందించారు.

అర్జున్‌సింగ్ నివేదిక

బెంగుళూరు, అక్టోబరు 27 (యు.ఎన్.ఐ)

బెంగుళూరులో జరిగిన కానుపోలు, క్రీడోత్సవాలలోను, బల్గేరియా జర్మనీ అథ్లెటిక్స్‌లో జరిగిన రెజ్లింగ్ పోటీల సందర్భంగాను భారత క్రీడా కారుల బృందాల అధికారులు క్రీడాకారుల నివర్గాలపై వచ్చిన ఫిర్యాదులను విచారించడానికి ఎం. టి. చీఫ్‌మార్షల్ అర్జున్‌సింగ్ నాయకత్వాన నియమించిన ఏకసభ్య విచారణ సంఘం నివేదికను ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ఆమోదించి నేడు క్రీడాకారులకు విడుదల చేసింది. నివేదికలోని సిఫార్సులను వెంటనే అమలు జరపాలని అధికారులను ఆదేశించింది.

ఈ సిఫార్సుల ప్రకారం శ్రీ వి. ఎస్. ఖాన్ శ్రీ బచ్చన్‌సింగ్‌లను ఇకముందు కోచులుగా జరిగే పోటీలకు పంపరు. బృందాలను అవసరమైతే ఎంపిక చేయడం, ప్రభుత్వం ఈ బృందాలకు పోటీకి సరిపడ ద్రవ్యాన్ని అవసరమైతే అందజేయ గలదని నివేదిక విమర్శించింది. ఇయలు దేరడానికి కనీసం ఆరు వారాలముందు క్రీడాకారుల ఎంపిక జరగాలని, కనీసం రెండు వారాలముందు ప్రభుత్వం విదేశీ మారక ద్రవ్యాన్ని మంజూరు చెయ్యాలని నివేదికలో సిఫార్సు చేశారు.

విదేశాలలో ఉన్నప్పుడు మేనేజర్లు, కోచులు, క్రీడాకారులను పరిచి వెళ్ళిన వస్తువులన్నీ బట్టతనంగా వాటి బాలకూడా సిఫార్సు చేశారు.

కొత్త పోస్టు గ్రాడ్యుయేట్ కాలేజీకి ముఖ్యమంత్రి 12 వేల విరాళం

హైదరాబాద్, అక్టోబర్ 27 (పి టి ఐ)

సంవత్సర కాలంలో తనకు లభించిన బహుమానాలను అమ్మడంద్వారా వచ్చిన 12 వేల రూపాయలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన పేరుపై ప్రారంభించిన వాస్తు గ్రాడ్యుయేట్ కాలేజీకి విరాళంగా ఇచ్చారు.

ఒక పెద్ద పెట్టెలోనిండా గల ఈ బహుమతులలో ఎక్కువ మంది వస్తువులే ఉన్నాయి

ఈ కాలేజీని విశ్వభారతి లేదా అర్థశాస్త్రంలో ప్రారంభిస్తానని ట్రస్టు ధర్మకర్త శ్రీ కాశూర్ వి. హనుమప్రసాద్ పి.టి.ఐ విలేకరికి తెలియజేశారు. ఈ కాలేజీ జనవరి 1 డిసెంబర్‌నెల అలాగే వారంలోనే లేక జనవరినెల మొదటి వారంలోనో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని ఆయన అన్నారు.

పద్నాలుగు పారతీయ భాషలను ఈ కాలేజీలో బోధిస్తారని ఇదే దిని ప్రత్యేకత అని పత భారతీయుడు ఇందులో ప్రవేశాన్ని కోరవచ్చునని, జాతీయ సమైక్యతా అభివృద్ధికి దోహదం చేయడమే ఈ కాలేజీని ప్రారంభించడంలో ముఖ్య ఉద్దేశమని శ్రీ కాశూర్ అన్నారు

మున్ముందు ఈ కాలేజి "మిని విశ్వవిద్యాలయంగా" మారగలదని కూడా ఆయన అన్నారు.

'స్వతంత్ర జనసంఘ్ ఉండే సంఘటనలో చేరే ప్రసక్తిలేదు'

పి ఎస్ పి వైఖరిపై సురేంద్ర మోహన్ ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 27 (యు ఎన్.ఐ)

జనసంఘ్, స్వతంత్ర పార్టీలు భాగస్వాములుగా ఉండే ఏకీకృత సంఘటనలో తమ పార్టీ చేరబోదని ప్రజా సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి సురేంద్ర మోహన్ నేడు ఇక్కడ ప్రకటించారు

ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పడిన సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గంలో చేరడానికి యత్నించగలమని శ్రీ హెచ్. పి. నామత్ చెప్పినట్లు ఒక వార్తా సంస్థ అందజేసిన సమాచారం సరికాదని ఆయన అన్నారు.

ఆ మంత్రివర్గం ఎంతకాలం కొనసాగుతుందో తెలియదని ఆయన అన్నారు.

జనసంఘ్ స్వతంత్ర పార్టీలతో వార్తా మెంటులోనికి ఏర్పరచ ఫ్రంట్ కానీ ఏర్పాటుచేసే ఒక్క సంఘటనలో తమ పార్టీ చేరే ప్రసక్తిలేదని ఆయన చెప్పారు.

పచ్చేనెల బొంబాయిలో సేనాపతి బాపట్ విగ్రహావిష్కరణ

బొంబాయి, అక్టోబర్ 27 (యు. ఎన్ ఐ)

సమర సేనాని వీరుడు స్వర్గీయ సేనాపతి బాపట్ 90వ జయంతి ఉత్సవ సందర్భంగా ఆయన విగ్రహాన్ని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వచ్చేనెల 12న ఇక్కడ ఆవిష్కరిస్తారు

సేనాపతి బాపట్ 88వ డులై 1967 నవంబర్ 27న తెదిన బొంబాయిలో కాలధర్మం చెందారు. గోవా సమీకరణోద్యమంలోను, సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలోను ఆయన ప్రముఖపాత్ర నిర్వహించారు

పాటియాలలో వచ్చేనెల ఆయుర్వేద కాంగ్రెస్ మహాసభలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (యు.ఎన్.ఐ)

అఖిల భారత ఆయుర్వేద కాంగ్రెస్ మహాసభలు నవంబర్ 4న, 5న, 6 తేదీలలో పాటియాలలో జరుగుతాయి

ఈ సభలకు శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేస్తారు. ఇండోర్‌కు చెందిన వైద్యరాజ శ్రీ రామ్‌నారాయణ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు

ఎంజీ గవర్నర్ మహాసభలకుముఖ్య పోషకులు. ముఖ్యమంత్రి ఆహ్వానసంఘం అధ్యక్షులు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసే ఎగ్జిబిషన్‌కు కేంద్ర సమాచారశాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ప్రారంభోత్సవం చేస్తారు.

అమ్మకం పన్ను తరువాత చెల్లించేట్టు కొత్త పరిశ్రమలకు సౌకర్యకల్పనకు యోచన

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, అక్టోబర్ 27

కొత్తగా పరిశ్రమలు స్థాపించేవారు మొదటి మూడు సంవత్సరాలు అమ్మకం పన్ను చెల్లించకుండా ఆ మొత్తాన్ని 18 సంవత్సరాల తరువాత చెల్లించే విధంగా ఒక పథకాన్ని ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ పథకం ప్రస్తుతం మహారాష్ట్రలో అమలులో ఉన్నది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వచ్చే శుక్రవారంనాడు ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఈ విషయమై చర్చించారు.

ఈ పథకం ప్రకారం ఒక పారిశ్రామికవేత్త తాను మొదటి మూడు సంవత్సరాలకు చెల్లించవలసిన అమ్మకం పన్ను మొత్తాన్ని రుణంగా తీసుకోవచ్చు. అయితే అతడు ఈ మొత్తాన్ని ఏదైనా వెనుకబడిన ప్రాంతంలో తాను స్వయంగా పారిశ్రమించి మరో పరిశ్రమ ఈ క్విటీ పెట్టుబడిగా పనిచేయించవలసి ఉంటుంది అయితే కొత్త పరిశ్రమలో పెట్టుబడికోసం అతడు పై మొత్తానికి వాటాగా రెట్టు ధనాన్ని కూడా సమకూర్చుకోవలసి ఉంటుంది

అమ్మకం పన్ను రుణాన్ని అతడు 18 సంవత్సరాల తరువాత వడ్డీ లేకుండా మూడు సమాన వాయిదాలలో తిరిగిచెల్లించవచ్చు.

కొత్త పరిశ్రమకు సంబంధించిన మొదటి మూడు సంవత్సరాల అమ్మకం పన్నుమీద పారిశ్రామిక వేత్త రుణంగా తీసుకుని దానిని వ్యాపారనిర్వహణ మూలధనంగా వినియోగించుకోవచ్చు. దీనివల్ల 18 సంవత్సరాల పరువాత మూడు సమాన వాయిదాలలో చెల్లించ వలసి ఉంటుంది

ఈ ప్రతిపాదనలు కొత్త పారిశ్రామిక వేత్తలకు అవకాశాలు కల్పించేందుకు నిర్మాణాత్మకమైనవని చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పి. హనుమంతరెడ్డి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలుపరుస్తుందని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

ఈక్వెడార్ వైమానిక సేనాని అపహరణ

కువాపో (ఈక్వెడార్) అక్టోబర్ 27

ఈక్వెడార్ వైమానిక బలాల ప్రధాన సేనాని రోహస్ సాండోవాల్‌ను నేడు ప్రభుత్వ వ్యతిరేకులు అపహరించి తీసుకు పోయారు.

రణరంగంలో పత్రికా విలేకరులకు రక్షణ

సమితి జోక్యం చేసుకోవాలని కోరుతూ 7 దేశాల తీర్మానం

వాషింగ్టన్, అక్టోబర్ 27 (ఎ పి)

యుద్ధం జరుగుతున్న మండలాలలో పత్రికా విలేకరులకు రక్షణ ఉండే విధంగా వాషింగ్టన్ జనరల్ అసెంబ్లీ తగిన చర్యలు తీసుకోవాలని కోరడానికి ఒక తీర్మానాన్ని సమర్పించారు.

వియత్నామ్, కాంబోడియాలలో పలువురు విలేకరులను బందీలుగా పట్టుకోవడం, వారిలో కొందరిని చంపివేయడంవల్ల ఈ విషయంలో సమితి జోక్యాన్ని కోరడానికి సిద్ధపడ్డారు

జనరల్ అసెంబ్లీ కార్యక్రమ విషయాల కమిటీ సమావేశంలో అల్జీరియా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇరాన్, జపాన్, మలగాసి, సెనెగల్ ఈ తీర్మానాన్ని ప్రాథమిక పరిశీలన కు ప్రతిపాదించాయి.

రంగూన్‌లో దొర్లన్యాసికి దిగిన 200 మంది యువకుల అరెస్టు

రంగూన్, అక్టోబర్ 27 (రాయిటర్)

పీడలలో దొర్లన్యాసికి మూకుమ్మడిగా పాల్గొనాలని తలపడిన అరవైమంది బర్మా పోలీసులు 200 మంది యువకులను విద్యార్థులను ఇక్కడి అరెస్టు చేశారు.

తమ వ్యతిరేకుల దాడి చేయడానికి పిడుకర్రలను గొడ్డళ్లను వాడారు త్రవవ పోయేవారు, కాఫీ హోటళ్లలోను బార్ శాలలోను కూర్చుచేవారిపై దాడి చేశారు.

ప్రముఖ జర్నలిస్టు శ్రీ కృష్ణమృతి

న్యూఢిల్లీ, అక్టోబరు 27 (పిటిఐ)

ఢిల్లీకి చెందిన ప్రముఖ జర్నలిస్టు శ్రీ కృష్ణ గతరాత్రి ఇక్కడి హృద్రోగంవల్ల మృతిచెందారు.

ఆయన వయస్సు 76 సంవత్సరాలు, ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు ఉన్నారు.



TOM & BAY/KO-7011JT

®Registered User-Kirloskar Oil Engines Ltd., Poona-3

అనుమతిపొందిన డీలర్లు: హైదరాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (పై) లిమిటెడ్: 128 మహాత్మాగాంధీరోడ్, సికిందరాబాద్ 2-2-122 న్యూ బస్‌స్టాండ్‌రోడ్ మహబూబ్‌నగర్ కర్నూల్ బిదర్స్ లిమిటెడ్ 3-3-6 2 అండ్ 3 రాష్ట్రపతి రోడ్ సికిందరాబాద్ నిజామాబాద్ ఎగ్రికల్చరల్స్ ఏజన్సీస్: దేవిరోడ్, నిజామాబాద్ మంజీరా అండ్ కంపెనీ, మెయిన్‌రోడ్ నంగారెడ్డి మెటల్ నలుమస్సు కొండయ్య అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజ్ కరీంనగర్ తెలంగాణా లిమిటెడ్: కైవారీ నారాయణరోడ్ వరంగల్, సెవన్‌రోడ్, ఖమ్మం. నుగర్ ఏజన్సీస్ బస్‌స్టాండ్ ఎదుట, వర్మల్ ఆదిలాబాద్, బజార్ లిమిటెడ్ సుభాష్‌రోడ్, బస్‌స్టాండ్‌వద్ద. నల్గొండ.

కావేరి నదిజలాల వివాదంపై చర్చల వైఫల్యం

మద్రాసు, అక్టోబరు 27 (యు.ఎన్.ఐ)

కావేరి నదిజలాల సమస్యపై తమిళనాడు మైసూరు, కేరళ రాష్ట్ర మంత్రుల స్థాయిలో రాజీ చర్చలు విఫలమైనాయి

ఈ వివాదంలో పాలిన్న పక్షాల వైఖరులు పృథక్కరణ కనక, రాజీ ఆమోదం వస్తుంది లేదు కనక. ఇక మీద గెజెట్ నోటిఫికేషన్ చర్య గురించి కేంద్రం యోచించగలదని కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎల్. రావు పార్లమెంటు సభ్యులకు ప్రకటించారు.

పత్రిపక్ష కాంగ్రెస్ సమావేశాలు వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబరు 27 (యు ఎన్ ఐ)

నవంబర్ 28వ తేదీ మంగళవారంలో ప్రారంభం కావస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ సమావేశాలు వాయిదా పడినట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా నేడిక్కడ ప్రకటించారు

ఈ సమావేశాలు డిసెంబర్ 3న, 4న, 5 తేదీలలో జరుగుతాయని ఆయన తెలిపారు.

కంట్రాక్టర కూలీల మధ్య ఘర్షణలో నలుగురి మృతి

హనాబాద్, అక్టోబర్ 28 (యు.ఎన్.ఐ)

ఇక్కడికి 30 కిలో మీటర్ల దూరంలో గల కెర్డాగన్ ప్రాంతంలో కంట్రాక్టర్ల మనుష్యులకు, కూలీలకు మధ్య జరిగిన ఘర్షణలో నలుగురు మృతిచెందినట్టు అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది

అయితే ఇద్దరు మృతి చెందారని, 18 మంది గాయపడినారని అధికారికంగా తెలిసినది గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

కలకత్తాలో ఇద్దరు నాయకుల విగ్రహాలు ధ్వంసం

కలకత్తా అక్టోబర్ 27 (యుఎన్ఐ)

కలకత్తా పశ్చిమప్రాంతంలో కళాశాల స్క్వేర్‌లో ఉన్న ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఆచార్య ప్రఫుల్లచంద్ర రాయ్ విగ్రహాలను గత రాత్రి వక్రలేటుగా పూజించుకున్న కొందరు ధ్వంసం చేశారు.

ఈ విగ్రహాల శిరస్సులు ఏమైనాయో జాడతెలియలేదు. విద్యాసాగర్ విగ్రహాన్ని కలకత్తా నగరంలో వికలం చేయడం ఇది రెండవ పర్యాయం ఇంతవరకు పోలీసులు ఎవరిని అరెస్టు చేయలేదు

కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టి వక్రలేటు విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని మరొక మారు సమర్థించింది. గాంధి, విద్యాసాగర్ మొదలయిన వారంతా భూస్వామ్య నాయకులని విద్యాసాగర్ పిల్లలపాలకుల మిత్రులని కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టి ఒక ప్రకటన చేసింది.

నగరంలో నేడు

శ్రీ మహావీర జయంతి ఆదివారం సందర్భంగా సికిందరాబాద్ శివాజీనగర్ కోటేరు విధిలో శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానంలో సాయంకాలం 7 గంటలకు పూజ.

సాయంత్రం 5 గంటలకు బ్రాడ్‌వెల్స్ లాడ్జి హాలులో శ్రీ పాతకూటి సాంబశివ రావు అధ్యక్షతన నవ్యకళాధారన నవ్యుల దీపావళి కవిసమ్మేళనం శ్రీయుతులు గంధంజోయిల్, కె. శివారెడ్డి, కుమారి వి, శమంతకమణి ప్రభృతులు పాల్గొంటారు.

సాయంత్రం 6-30 గంటలకు బారాదరిగూడా తాజ్‌మహల్ హోటలు సమావేశ మందిరంలో దేశీయ ఔషధాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యాన దన్వంతరి జయంతి ఉత్సవాలు జరుగుతాయి.

హిందీ ప్రచారసభ నాగరీబోధ్ పరీక్షాఫలితాలు

SECUNDERABAD, Oct. 27.

The following is the list of provision Roll numbers of the candidates who have come out successful in the Nagaribodh Examination held by Andhra Pradesh Hindi Prachar Sabha in September '70.

Merit list

Roll No: 198 Miss Ram Nagamani Malikipuram, E. Godavari; 257 Mr. M. Nageshwar Rao Pamarru, Krishna Dist; 644 Mr. Mohd. Burhan Hyderabad.

First class

13 51 57 64 65 102 13 14 15 22 27 38 52 54 55 67 68 70 72 73 74 76 77 78 79 80 81 82 83 86 89 92 97 98.
203 26 27 28 29 30 31 33 34 35 39 41 45 48 49 50 56 57 61 62 64 65 66 67 68 69 70 71 72 73 74 76 77 80 83 84 86 92 93 94 96 97 98 99.
300 3 5 8 47 51 89 90.
436 37 38 39 40 41 42 49 51 53 54 55 56 64 69 70 71 72 75 77 82 83 88 89 90.
507 9 10 11 12 13 16 17 20 21 24 25 27 28 29 31 33 35 36 37 38 40 41 42 43 44 45 46 49 50 51 52 53 54 55 56 59 60 62 63 64 66 67 68 71 72 74 75 78 79 84 87 89 90 91 95.
601 2 4 5 10 12 13 14 16 17 21 24 33 36 38 39 40 41 43 44 45 48 49 52 54 55 56 57 80.
703 4 8 9 10 11 13 14 15 20 29 33 37 39 41 46 52 54 58 59 60 61 66 69 70 71 74 75 76 77 78 79 80 83 88 89 90 91 95.
817 25 30 35 36 55 59 67 68.

Second class

1 3 4 14 22 24 25 28 31 34 49 50 58 59 62 63 76 78 79 80 82 84 88 90 93 94 96 98 99.
101 4 6 9 12 19 24 25 28 29 30 31 32 33 36 40 44 48 53 59 69 75.
201 2 5 8 23 25 38 40 42 44 46 51 75 85 87 95.
309 10 12 13 14 17 21 22 24 25 26 27 28 29 30 41 42 48 49 55 59 62 63 81 84 85 86 87 88 91 93 94 95 97 98 99.
400 1 13 14 15 21 22 26 33 50 57 58 74 78 79 80 81 84 87 96.
508 14 18 19 22 23 26 30 34 57 82 85 88 92 93 96 98 99.
600 3 7 9 15 29 37 42 46 68 71 76 77 81 83 88 90.
702 5 12 23 32 34 42 56 63 65 67 72 81 82 84 85 86 97.
805 10 14 16 24 26 28 31 32 44 49 50.

Third class

2 5 6 7 8 9 10 12 15 21 23 26 27 29 30 32 35 42 44 47 52 60 61 66 67 68 70 71 72 73 74 75 77 85 86 87 89 91 92 95 97.
103 17 18 21 23 34 35 37 39 45 47 51 60 61 62 63 64 65 66 71.
219 20 43 47 60 82 91.
302 11 20 31 32 34 35 37 38 39 43 45 46 50 54 56 60 61 65 68 69 70 71 72 73 74 76 79 82 83 96.
404 5 6 8 10 17 18 20 23 25 27 28 30 31 46 48 52 59 73 91.
505 70 76 77 94 97.
606 19 34 35 72 73 74 75 79 85 86 89 95 96 97 99.
707 40 43 62 68 73 87 92 93.
803 11 12 13 15 18 33 37 38 41 43 45 46 47 48 53.

The results of the following Centres have been withheld. Kommachikkala, Jinnur, Kakinada and Kalipatnam.



నేడే చూడండి

రోజూ 3 ఆటలు 2 గం. 6 15 9 30

సాగర్-హైదరాబాద్ అప్సర-లాల్ దర్వాజ

విజయవంతమైన 6వ సంయుక్తవారం

పెళ్ళాన్ని అదుపులో పెట్టగలిగినవాళ్ళే పెళ్ళి చేసుకోవాలి!
పిల్లల్ని పెంచగలిగినవాళ్ళే పిల్లల్ని కనాలి!!
యిది తెలుసికోలేని వాళ్ళు సంఘ ద్రోహులు!!!
యీ నిత్య జీవిత సత్యరూపమే—

దీపక్ హైదరాబాద్ రీగల్ భరతాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు

రామా-పరంగల్ రమేశ్-విజయవాడ వెంకటలక్ష్మి-బెజ్జం

—ఎస్.ఎస్.ఎ.పి. రిలీజ్

30-10-70వ తేదీ శుక్రవారం రోజు

మ: 12-30కు విడుదల

ఉత్తమ నటుడుగా బహుమతి పొందిన చిత్రం.
నిత్యనీవంగా పొగడబడిన మృణాల్ సేన్‌వారి భువన్ షోమ్
మళ్ళీ మళ్ళీ చూచటకు మిమ్ముల ఉద్యుక్తులజేసే అత్యుత్తమ చిత్రం
పొడుచూచిన తర్వాత మీ మిత్రులనుకూడా చూడవలసిందిగా కోరగలరు.

—బ్లిట్జ్

మృణాల్ సేన్స్

భువన్ షోమ్

(హిందీ)



ఉత్పల్ దత్. (1969 ఉత్తమ నటుడు) సుహాసినీ ములే,

జమురుద్-(ఎయిర్ కండిషన్డ్) హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారాలు రోజూ 4 ఆటలు: 12-30. 3-30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్ మ: 12-00 నుండి 2-00 గంటలు

రాజశ్రీ పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్ రిలీజ్

మహబూబ్‌నగర్ జిల్లాలో భూసార పరిరక్షణకు బృహత్పథకం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్ అక్టోబర్ 27

మహబూబ్‌నగర్ లాంటి వ్యవసాయ ఉపద్రవాల అభివృద్ధి బాధితమైన జిల్లాలకు పరిష్కారం చూపవలసి వస్తుంది. ఇలా భూమిని పరిరక్షించుకోవటానికి భూసార రక్షణలో నూతన పద్ధతుల అవలంబించటానికి బృహత్తర పథకాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ అమలుపరుస్తోంది. అందులోభాగంగా జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మహేందిరెడ్డి చెప్పారు.

జిల్లాలో బరిఫ్, రాబీ వ్యవసాయకోత్పత్తుల శిక్షణ కార్యక్రమానికి సంబంధించి శ్రీ అ. దుల్లాపయిదా ప్రారంభోపన్యాసం చేసిన సందర్భంలో శ్రీ మహేందిరెడ్డి పైవివరాలు వెల్లడించారు.

జిల్లాలోని భూములు అత్యధికభాగం పిట్టి వాడిదల కొకర్యం లేనివి కాబట్టి చేత, ఆ భూములలో పాతపద్ధతులలో పాగు చేసిన ఆముదాలు, కొన్నిసార్లు వ్యవసాయదారుల కష్టాలు ఫలితం లభించే పీలు లేక పోవటంచేత ఎక్కువ దిగుబడి ఇచ్చే పిలురకం రాని "అరుదు" ఆముదాలు దాదాపు పెల్లల ఎకరాలు పాగు చేయించామని శ్రీ మహేందిరెడ్డి చెప్పారు. ఇది కారణంగా ఎక్కువ దిగుబడినిచ్చే పరి వంగడాల పాగుమ కూడా ప్రోత్సహించామని ఆయన అన్నారు.

జిల్లాలోని వ్యవసాయపు బావులలో నీరు తగినంతగా లేకపోవటం వల్ల వాటిని ఇంకా లోతుగా త్రవ్వవలసి అంతేగాక అక్కడ చోట్ల వ్యవసాయపు బావులను నిర్మించి నీళ్ళు చేపట్టాలని ఆలోచిస్తున్నట్లు శ్రీ మహేందిరెడ్డి చెప్పారు.

సంస్కృత భాషాభివృద్ధికి హిందీ ఆంగ్లభాషల అధ్యయన ఆవశ్యకత

రాష్ట్ర గవర్నర్ ఖండూభాయ్ దేశాయి వివరణ

తిరుపతి అక్టోబర్ 27 (యు.ఎన్.ఐ.)

తిరుపతి దేవస్థాన పండితులు హిందీ ఆంగ్లభాషలను కొంతయినా నేర్చుకొని ఉంటే సంస్కృత భాషాభివృద్ధికి దోహదం చేయగలుగుతారని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయి అన్నారు.

ఇవ్వ తిరుపతిలో జరిగిన శాలువల వేదశాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు అధ్యక్షులు వహించి ప్రసంగిస్తూ శ్రీ ఖండూభాయి దేశాయి ఈ విషయం చెప్పారు.

దేవాలయ అధికారులు యాత్రికులకు ఇతోధికంగా సౌకర్యాలు కలించటంలోనూ ప్రస్తుత కామాక్షి పరిస్థితుల దృష్ట్యా అవసరమైన ఎరి కొన్ని మార్పులు చేయటంలోనూ పండితులు తమ సహకారాన్ని అందించేయటం అవసరమని కూడా ఆయన అన్నారు.

అంతకు ముందు వర్షియ తుంగభద్రా పీఠాధిపతి విద్యాప్రపూర్ణ ఆనందతీర్థ స్వామి కేవలం ఆంధ్రకేసరియేగాక జాతీయ కేసరియేనని శ్రీ ఖండూభాయి దేశాయి అన్నారు.

చిన్నరకం వార్తా పత్రికలకు తోడ్పడటానికి త్వరలో కార్పొరేషన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (పి.టి.ఐ)

చిన్నరకం మధ్యరకం వార్తాపత్రికలకు తోడ్పడే నిమిత్తం మూడు కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం న్యూస్ పేపర్ పేపర్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తున్నది. ఈ కార్పొరేషన్‌కు అవసరమైన పెట్టుబడి ధనాన్ని కేంద్రమే సమకూర్చుతుంది.

ఏడాదివేల వ్యక్తులకుమించి సర్క్యులేషన్ లేని దినపత్రికలు, ద్వైవార త్రైవార, వార పత్రికలకు ఈ కార్పొరేషన్‌నుండి రుణాలు లభించగలవు కనీసం ఐదువేల కాపీల సర్క్యులేషన్ ఉన్న దినపత్రికలు, రెండువేల సర్క్యులేషన్‌కల ద్వైవార, త్రైవార, వార పత్రికలు కార్పొరేషన్ నుండి రుణాన్ని పొందే యోగ్యతకలిగి ఉంటాయి. కార్పొరేషన్ ఏ పత్రికకైనా 20 లక్షలకు మించి రుణసహాయాన్ని ఇవ్వదు. ఇచ్చే రుణాలను వడ్డీతోసహా పదిఏండ్లలో చెల్లించవలసి ఉంటుంది. న్యూస్‌ప్రింట్, ముద్రణ యంత్రాలు, ఇతర సామగ్రి కొనడానికి రుణాలు ఇస్తారు. పత్రికలను పెట్టడానికి ఈ కార్పొరేషన్‌నుండి రుణం లభించదు. రాజకీయ పార్టీలు నడిపే వాటితో సంబంధంకల పత్రికలకు రుణాలు దొరకవు అదే విధంగా పాంకేతిక వృత్తి, ఆర్థిక, క్రీడా విషయాలకు సంబంధించిన వాటికి కూడా రుణాలు లభించవు. విదేశీ ప్రభుత్వం లేక విదేశీ సంస్థలనుండి ప్రత్యక్షంగా లేక పరోక్షంగా సహాయం లభించే పత్రికలకుకూడా కార్పొరేషన్ నుండి రుణాలు లభించవు. అదేవిధంగా ప్రెస్ కౌన్సిల్ ఒక తరహా కన్నా మించి అభిశంసించిన పత్రికలకు కూడా రుణాలు పొందే యోగ్యతఉండదు. ఈ కార్పొరేషన్‌కు ఒక చైర్మన్ వలుగురు డైరెక్టర్లు ఉంటారు. వీరి అందరినీ ప్రభుత్వమే నియమించుతుంది.

ఆచార్య తులసి విడిది చేసిన పందిరి దగ్ధం

రాయ్‌పూర్ అక్టోబర్ 27 (పి.టి.ఐ)

ప్రముఖ జైనముని ఆచార్య తులసి అమృతనగరిలో విడిదిచేసి ఉన్న పందిరి ఎవరో నిప్పంటించిన కారణంగా పూర్తిగా దగ్ధమైంది

అయితే నిప్పంటించిన సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియలేదు అయితే ఎవరో, ఏదో వదుపుకు పందిరిపై పెట్రోలు చల్లినట్లు ఒక వ్యక్తి చెప్పాడు

ఈ సంఘటన జరిగినప్పుడు పందిరిలో మరి సంబంధమైన ఉపన్యాసాలు జరుగుతున్నాయి.

పోలీసులను కొట్టి వారిపోయిన అక్రమ రవాణాదార అరెస్టు

హైదరాబాద్, అక్టోబర్ 27 (పి.టి.ఐ)

దాన్యం దొంగరవాణా విస్తృతంగా పోలీసులు అరెస్టు చేయగా తప్పించుకొనిపోయిన నిందితులు ఎనిమిది మందిని పోలీసులు తరిగి అరెస్టు చేశారు

ఆనంతపురం జిల్లా మిడూరు పరిహద్దు ప్రాంతంలోని రాయదుర్గ పరిహాన రెడ్డి ధాన్యం లారీలతోసహా పిరిని లోగడ పట్టుకున్నప్పుడు వారి అరెస్టు చేయగా వారిని నిందితుల కొట్టి లారీలు యుక్తంగా పారిపోయిన సంఘటన పోలీసులకు విదితమే.

వీరిపై ఛార్జిషీటు దాఖలు చేసారని ధాన్యాన్ని మైసూరు రాష్ట్రంలో అక్రమంగా పట్టుకొని అరిగి రాష్ట్రానికి చేర్చారని, ప్రస్తుతం రాయదుర్గలోని కోర్టు జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉంటారని పోలీసు పబ్లిసిటీ విభాగం మరొక ప్రకటనలో శ్రీ జి. సుధాకరరావు తెలిపారు.

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు పరిశీలన

నిజలింగప్ప ప్రకటన

పాట్నా, అక్టోబర్ 27 (యు.ఎన్.ఐ)

ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన రీతిలో కేంద్రంలో సంయుక్త విధాయక దళ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే అవకాశాలపై పరిశీలన జరుగుతున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

ఆ తరువాత మంత్రివర్గం ఏర్పాటుచేస్తే మంచిదని కొంతమంది మాట్లాడారని. అయితే ఈ విషయంలో జాగ్రత్త అవసరమని ఆయన అన్నారు.

ఆ సంయుక్తదళాలో మార్క్సిస్టు పార్టీని చేర్చుకుంటారా అని ప్రశ్నించగా, కమ్యూనిస్టులతో పొత్తుపెట్టుకునే ప్రసక్తిలేదని ఆయన చెప్పారు.

ప్రజాస్వామిక వ్యవస్థకు భంగం కలిగిస్తున్న వ్యక్తి ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని కూలదోయాలనేది తమ అభిమతమని ఆయన చెప్పారు.

జపాన్ బృందం ధవళగిరి శిఖరం ఆరోహణ

కాట్మండు అక్టోబర్ 27 (ఎ.పి.)

గత మంగళవారం పశ్చిమనేపాల్‌లో కలదవళగిరి శిఖరాలలో ఒకదాన్ని జపాన్ పర్వతారోహక బృందం విజయవంతంగా అధిరోహించగలిగింది.

పదంచపు అత్యున్నత పర్వత శిఖరాలలో అయిదవదయిన దీనిని ఒక జపాన్ చెందిన బెట్రుటికవాటా, పేపాలీ షెర్పా గెడ్‌షన్వా బెన్నింగ్ అక్టోబర్ 20వ తేదీన ఎక్కారు. 1960లో ఈ శిఖరాన్ని స్విస్ బృందం అరోహించింది.

1969లో ఐదుగురు అమెరికన్లు ఇద్దరు షెర్పాగైడ్‌లు ఈ శిఖరాన్ని ఎక్కడంలో మంచుతుఫాను కారణంగా పడి చనిపోయారు పద్నాలుగు మంది సభ్యులుకల ఈ జపాన్ పర్వతారోహక బృందానికి ప్రొఫెసర్ టోకిహిరో ఒటా నాయకత్వం వహించారు.

ఎస్. ఎస్. సి. కి మెట్రిక్‌తో సమాన స్థాయి కల్పించే యోచన

హైదరాబాద్, అక్టోబర్ 27 (ఎ.ఎస్.ఎ.పి)

ఎస్.ఎస్.సి పరీక్షకు మెట్రిక్ పరీక్షతో సమానస్థాయిని కల్పించి, ప్రభుత్వ ఉద్యోగాలలో వీటిలో ఉత్తీర్ణులైన వారికి సమాన అవకాశాలను పరిపజిస్తారని అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

ఈవిషయమై ప్రభుత్వం త్వరలో ఒక జి. ఒ. కూడా వెలువరించ నున్నట్లు తెలిసినది.

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Dev Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastry.

శ్రీమణవాళ మహాముని ఆరవ శత వార్షిక జయంతి సంచిక

ప్రత్యేక వ్యాసాలు సంచికలకై

ఎడ్వర్టైజ్

హైదరాబాద్ అక్టోబర్ 27

శ్రీమణవాళ మహాముని ఆరవ శత వార్షిక జయంత్యుత్సవం అత్యంత వైభవోపేతంగా జరపాలని శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం జీయర్ స్వామి ఆదేశానుసారం తెలంగాణ అంతటా బారీయెత్తున సన్నాహాలు సాగించడానికి శ్రీ రామానుజ సిద్ధాంత పరిషత్ సభ్యులు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా హిందీ, తెలుగు ఇంగ్లీషు భాషలలో ప్రత్యేక సంచికలు ప్రచురించాలని కూడా సంకల్పించారు. ప్రత్యేక సంచికలో ప్రసిద్ధ రచయితల వ్యాసాలు, విద్యాంసులు, ఇతర రచనలు విరివిగా "రామానుజ భావాల పరిపుష్టికార్య నిర్వాహక సంఘం" పేరు 4-70-909 ఇందిరా పార్కు కాలనీ బస్తీ హైదరాబాదు"కు పంపవలసిందిగా శ్రీ మామిడి శ్రీ. రంగాచార్యుల విజ్ఞప్తి చేస్తున్నారు.

సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లాకౌట్ తొలగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్ అక్టోబర్ 27

స్థానిక సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ పాలక వర్గం ఆదివారంనాడు పకటించిన లాకౌట్‌ను సమ్మె తొలగించినది రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ఆదేశమంది హుటాహుటిన ఇక్కడికి వచ్చి స్వయంగా జోక్యం చేసుకున్నమీదట పాలకవర్గం యీ చర్య తొలగించుకొన్నది

కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎస్. ఎం. మూర్తి ఐ.ఎ.ఎస్. టి యు సి ఆధ్వర్యంలో కార్యదర్శి శ్రీ కె ఎం బాబ్ చర్చలలో పాల్గొన్నారు.

నిన్న ఉదయం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. ఎం. రెడ్డి సమ్మెచేస్తున్న కార్మికుల సమస్యలు ప్రస్తావించి వారికి కార్మికులకు సమర్పించారు

స్థానిక ఎ.ఎస్.టి.యు.సి. నాయకులు శ్రీ ఎ.టి. శ్రీహరి, శ్రీ బుచ్చిరెడ్డి పన్నెండిరిన ఒప్పందంపల కార్మికులకు అదనంగా 23 రూపాయల వేతనం పెంచగలదని చెప్పారు.

30-10-70 తేదీ శుక్రవారం ఉదయం ఆటతో విడుదల

ఆర్ ఎమ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ సమర్పించు—
రతన్ మోహన్స్

"భాయ్ భాయ్"

(ఈస్టమన్‌కలర్)

దర్శకత్వం: రాజానిహాత సంగీతం: శంకర్ జైకిషన్

సునీల్‌దత్ (ద్విపాత్రాభినయం) ఆషాపరేఖ్ ముంతాజ్, ప్రాణ్, మహమూద్

విక్రాంతి సుధ మనోహర్

ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాద్ లాలబంగ్ సికిందరాబాద్

సాదియా బాలాజీ

శుక్ర, శని ఆదివారాలు 4 ఆటలు

మ: 12-00 3 15 6-15 9-30

అడ్వాన్స్‌బుకింగ్

విక్రాంతి: ఉ॥ 10-00 నుండి 1-00 గంటలు సా॥ 4-00 నుండి 7 గంటలకు
సుధ: ఉ॥ 10-00 నుండి 2-00 గంటలు సా॥ 4-00 నుండి 7 గంటలకు
మనోహర్: ఆటలో వేళలో

—పిలాది రిలీజ్

30-10-70 తేదీ శుక్రవారం మ: 12 30 ఆటతో విడుదల

శ్రీ శ్రీనివాస పిక్చర్స్

హోలీ ఆయారే

(ఈస్టమన్ కలర్)

నిర్మాత శంకర్‌బాయ్‌భట్ విజయభట్ దర్శకత్వం హర్‌సుఖ్‌భట్

సంగీతం కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

మాలాసిన్హా, సుమన్ ధవన్, ప్రేమ్‌నాథ్, బాలరాజ్ సహాని, రెహమాన్, కన్హయ్యలాల్ శత్రుఘ్న సిన్హా, హీరాలాల్, రాజేంద్రనాథ్

శుక్ర, శని ఆదివారాలు 4 ఆటలు: 12-30 3-30 6-30 9-30

ప్యాలెస్ హైదరాబాద్ ఆషా పాలక్‌పిట్ ప్రకాష్ నాంపల్లి కల్పన కవాడిగూడ

అడ్వాన్సు బుకింగ్

ప్యాలెస్: ఉదయం: 11-00నుండి 2-00గంటలు సా: 3-00నుండి5-00 గంటలు

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

నేడే అడ్వాన్స్ బుకింగ్

ప్రభాత్ 11-00 నుండి 1-00 గంటల వరకు హెచ్చు తిరగటులకు మాత్రమే

అన్ని థియేటర్లలో ఆటల వేళలోను

శుక్రవారం 30వ తేదీ ఉదయం 11-30 గంటల ఆటతో విడుదల

వినోదంతో విలాసంతో మిమ్ముల ఆనందపుటంచులకాదా తీసుకొని పోగల తరుణామయగాథ

గిరిధర్ ప్రొడక్షన్స్

రెండు కుటుంబాల కథ

(వారధి)

సంగీతం పద్మశ్రీ మంటుసాల దర్శకత్వం పి ఎస్ రావు

పర్యవేక్షణ సి ఎస్ రావు నిర్మాత వి యస్ గాంధి

జానకి విజయ నిర్మల, హేమలత అనూరాధ, రాధాటుమారి కృష్ణ నాగయ్య ప్రభాకరరెడ్డి, దూళిపాళ్ళ రాజబాబు బాలకృష్ణ కాకరాల

మాస్టర్ ఆదినారాయణ, మాస్టర్ విశ్వేశ్వరరావు బేబి బ్రహ్మజి, బేబి దాలి

అతిథి నటులు

శ్రీమతి: నిర్మల మాదా వెంకటేశ్వరరావు సాక్షి రంగారావు

సత్య ప్రభాత్ హైదరాబాద్ హైదరాబాద్

రాజేశ్వర్ సికిందరాబాద్

శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు
11-30, 2-30, 6-00, 9-30

సరోజ్ పరంగల్ పిక్చర్ ప్యాలెస్ నిజామాబాదు

పూర్ణా రిలీజ్